ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 350 | పేజీలు: 6 | వెల: రూ.3/- | సోమవారం 30 మార్చి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608


# యుద్ధం వల్ల ఎలాంటి పరిస్థితి తలెత్తినా భారతీయులు ఐక్యంగా ఎదుర్కొంటారు: ప్రధాని మోదీ

### 132వ మన్ కీ బాత్ ఎపిసోడ్‌లో ప్రధాని మోదీ- గల్ఫ్ దేశాలకు ధన్యవాదాలు తెలిపిన మోదీ



**న్యూఢిల్లీ, మార్చి 29 (ప్రభాత ఉదయం)**

పశ్చిమాసియా యుద్ధం వల్ల ఎలాంటి పరిస్థితి తలెత్తినా 140 కోట్ల మంది భారతీయులు ఐక్యంగా ఎదుర్కొంటారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. నిస్సందేహంగా ఇది సవాల్‌తో కూడిన సమయమేనని, భారతీయులంతా మరోసారి ఏకతాటిపైకి వచ్చి ఈ సవాల్‌ను సమర్థంగా ఎదుర్కోవాలని ఆయన కోరారు. ఈ సంక్లిష్ట తరుణంలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి వదంతులనూ నమ్మొద్దని దేశ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. దీనిపై రాజకీయాలు చేయొద్దని, వదంతులను వ్యాప్తి చేయొద్దని రాజకీయ పార్టీలు, ప్రజలకు సూచించారు. ఆదివారం రోజు 132వ మన్ కీ బాత్ ఎపిసోడ్‌లో భారత ప్రజానీకాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడారు.

**వదంతుల వల్ల దేశానికి చేటు**

'పశ్చిమాసియా ప్రాంతం అనేది ఇంధన వనరుల సప్లైలకు ప్రధాన నెలవు. అక్కడ జరుగుతున్న యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా పెట్రోలు, డీజిల్ సంక్షోభం ఏర్పడుతోంది. ప్రపంచ దేశాలతో ఉన్న బలమైన సంబంధాల వల్ల ఈ సవాళ్లను భారత్ నిబద్ధతతో ఎదుర్కొంటోంది. గత కొన్ని దశాబ్దాల వ్యవధిలో భారత్ ఏర్పర్చుకున్న అంతర్జాతీయ సంబంధాలు, వివిధ దేశాలు అందిస్తున్న సహకారం వల్ల ఈ సవాళ్లను ఎదుర్కొనే స్థితిలో భారత్ ఉంది. ఈ పరిస్థితుల్లో స్వార్థపూరిత రాజకీయాలకు చోటు ఇవ్వకూడదు. దేశ ప్రయోజనాలతో ముడిపడిన అంశాలపై రాజకీయాలు చేయడం ఆపాలి. ఎందుకంటే ఈ అంశాలు 140 కోట్ల మంది భారతీయుల ప్రయోజనాలతో ముడిపడినవి. ఇప్పుడు వదంతులను వ్యాప్తి చేస్తున్న వారు మన దేశానికి చేటు చేస్తున్నారు. ఆ వదంతులను ఎవ్వరూ నమ్మొద్దు. ప్రభుత్వం ఇచ్చే సమాచారాన్ని విశ్వసించాలి. దాని ప్రకారం నడుచుకోవాలి' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**గల్ఫ్ దేశాలకు నా ధన్యవాదాలు**

'భారత్‌కు సమీపంలోనే గత నెల రోజులుగా భీకర యుద్ధం జరుగుతోంది. భారత్‌లోని లక్షలాది కుటుంబాల బంధువులు ఆ పశ్చిమాసియా ప్రాంత దేశాలలో నివసిస్తున్నారు. ప్రత్యేకించి గల్ఫ్ దేశాల్లో వాళ్లంతా ఉద్యోగాలు చేస్తున్నారు. గల్ఫ్ దేశాల్లో ఉన్న 1 కోటి మందికిపైగా భారతీయులకు అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తున్నందుకు అక్కడి ప్రభుత్వాలకు నా ధన్యవాదాలు' అని


..మిగతా 2లో

# కన్నవారికి అండగా ఉండేందుకు కొత్త చట్టం

### 'తల్లిదండ్రుల సంరక్షణ ఉద్యోగుల బాధ్యత' బిల్లుకు ఆమోదం

#### తెలంగాణ ఉద్యోగుల జవాబుదారీతనం, పర్యవేక్షణ బిల్లు-2026 ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 29 (ప్రభాత ఉదయం)**



రాష్ట్రంలోని వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కుటుంబ వ్యవస్థల్లో వస్తున్న మార్పుల నేపథ్యంలో పెద్దలను నిర్లక్ష్యం చేసే ఘటనలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం "తల్లిదండ్రుల సంరక్షణ – ఉద్యోగుల బాధ్యత బిల్లు"ను రూపొందించింది. ఈ బిల్లును శాసనసభలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టారు. తల్లిదండ్రుల సంరక్షణ ఉద్యోగుల బాధ్యత బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లు ద్వారా ఉద్యోగులు తమ తల్లిదండ్రులను సంరక్షించకపోతే వారి వేతనం నుంచి ఒక భాగాన్ని నేరుగా తల్లిదండ్రులకు అందించే విధానం అమల్లోకి రానుంది. వృద్ధుల కోసం కేంద్రం 2007లో ఒక చట్టం తెచ్చింది : పిల్లల కోసం తల్లిదండ్రులు తమ శక్తినంతా ధారపోస్తారన్న రేవంత్ రెడ్డి, పిల్లలు మాత్రం రెక్కలు వచ్చాక తల్లిదండ్రులను పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధ తల్లిదండ్రులకు అండగా నిలవాలనే ఈ చట్టం తీసుకొచ్చామని అన్నారు. మన దేశంలో బాలలు, వృద్ధులు, వికలాంగుల కోసం అనేక చట్టాలు ఉన్నాయని, జువైనల్ చట్టం, విద్యాహక్కు చట్టం, పోక్సో చట్టం ఇలా ఎన్నో చట్టాలు తెచ్చామని, వృద్ధుల కోసం కేంద్రం 2007లో ఒక చట్టం తెచ్చిందని గుర్తు చేశారు. కేంద్ర చట్టం ప్రకారం తల్లిదండ్రులకు రూ.10 వేలకు మించకుండా ఇవ్వాలని ఉందని, కేంద్ర చట్టం ప్రకారం రూ.10 వేలకు మించి ఇచ్చే అవకాశం లేదని తెలిపారు. ఈ బిల్లుకు అందరూ మద్దతు ఇవ్వాలి : సమాజం తలదించుకునేలా కొందరు పిల్లలు వ్యవహరిస్తున్నారని, ఆత్మీయతకు సంబంధించిన అంశంపై చట్టం తీసుకురావటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అత్తింటికి వెళ్లిన ఆడపిల్లలు తల్లిదండ్రుల బాగోగులు చూడలేని పరిస్థితులు ఉన్నాయని, తాము తెచ్చిన చట్టం ప్రభుత్వ ఉద్యోగులకే కాదని, ప్రజా ప్రతినిధులకు కూడా వర్తిస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రుల యోగక్షేమాలు చూడని వ్యక్తిని సామాజికంగా బహిష్కరించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులను చూసుకోలేనోడు – సమాజంలో బతకడానికి వీల్లేదని అన్నారు. సామాజిక బాధ్యతగా ఈ చట్టాన్ని తీసుకువచ్చామని, అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. సీఎం ప్రసంగం అనంతరం తల్లిదండ్రుల సంరక్షణ ఉద్యోగుల బాధ్యత బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది.



# బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్

### తీర్మానం ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్‌బాబు

### ఆమోదించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



**హైదరాబాద్, మార్చి 29 (ప్రభాత ఉదయం)**

బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు రెండు రోజులపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ తెలంగాణలో మైనింగ్ అక్రమాలపై హౌసింగ్ కమిటీ వేయాలంటూ శాసనసభలో ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ సభ్యులపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ప్రతిపాదించగా సభ్యుల అంగీకారంతో తీర్మానాన్ని ఆమోదించారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు రెండు రోజులపాటు అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను సస్పెండ్ చేశారు. సస్పెండ్ అయిన ఎమ్మెల్యేలు : దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు, తలసాని, జగదీశ్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, గంగుల కమలాకర్, మాధవరం కృష్ణారావు, లక్ష్మారెడ్డి, మహిపాల్‌రెడ్డి, మాణిక్‌రావు, పద్మారావు, చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మర్రి రాజశేఖరరెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్,)ఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేశ్, విజయుడు, కె.పి.వివేకానంద్, అనిల్‌జాదవ్, కోవ లక్ష్మిలపై సస్పెన్షన్ వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. బెదిరించే ధోరణిలో అదే విధంగా సీనియర్ శాసనసభ్యుడు, మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరిని బెదిరించే ధోరణిలో అసభ్యంగా సైగలు చేశారంటూ హుజూరాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డిపైనా చర్యలకు తీర్మానించారు. కౌశిక్‌రెడ్డి వ్యవహారాన్ని విచారణ చేయాలని నైతిక కమిటీకి సిఫారసు చేశారు. ప్రజాజీవితంలో ..మిగతా 2లో

# గన్ పార్కు వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన

### రేవంత్ సోదరుడు బామ మరిది కుంభకోణాలపై విచారణకు సిద్ధం కావాలి




**హైదరాబాద్, మార్చి 29 (ప్రభాత ఉదయం)**

మంత్రి శ్రీనివాస్ రెడ్డిని వెంటనే బర్తరఫ్ చెయ్యాలని డిమాండ్ చేస్తూ గన్ పార్క్ వద్ద నిరసన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ శాసనసభా పక్షం లేఖ రాసింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి కుంభకోణాలపై విచారణ జరపాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆ లేఖలో డిమాండ్ చేశారు. అవినీతి, కుంభకోణాలపై సభా సంఘం లేదా సిట్టింగ్ జడ్జితో పాటు మరో 19 అంశాలపై విచారణ చేయించాలని పేర్కొన్నారు. విచారణ నిష్పక్షపాతంగా జరగాలంటే ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రులతో సహా ఇతర ఎమ్మెల్యేలు పదవులకు రాజీనామా చేయాలని బీఆర్ఎస్ శాసనసభాపక్షం సభ్యులు డిమాండ్ చేశారు.అవినీతి, కుంభకోణాలపై

# ఏప్రిల్ ఒకటి నుంచి చికెన్ అమ్మకాలు బంద్!

**హైదరాబాద్, మార్చి 29 (ప్రభాత ఉదయం)**



తెలంగాణలో మాంసం ప్రియులకు ఇది షాకింగ్ న్యూస్. రాష్ట్రంలో ఏప్రిల్ 1వ తేదీ నుంచి. చికెన్ దుకాణాలు మూతపడనున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్ తగ్గించి తమను నష్టాలకు గురిచేస్తున్నాయని ఆరోపిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా బంద్ పాటించాలని తెలంగాణ రాష్ట్ర చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని చికెన్ సెంటర్ల నిర్వాహకులు బంద్‌కు మద్దతు ప్రకటించారు.ఘట్‌కేసర్‌లోని గురుకుల్ కళాశాల మైదానంలో నిన్న చికెన్ సెంటర్ల నిర్వాహకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌల్ట్రీ కంపెనీలు తమకు రావాల్సిన మార్జిన్‌ను ఏకపక్షంగా తగ్గించి దౌర్జన్యానికి పాల్పడుతున్నాయని ఆరోపించారు. దీనివల్ల వ్యాపారం చేయడం కష్టంగా మారిందన్నారు.తగ్గించిన మార్జిన్‌ను తిరిగి సవరించి, తమకు న్యాయం చేసే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు.

# ఇరాన్‌తో యుద్ధం: అమెరికాకు భారీ ఎదురుదెబ్బ..



### రష్యా హస్తంపై అనుమానం?

**న్యూఢిల్లీ, మార్చి 29 (ప్రభాత ఉదయం)**

సౌదీ అరేబియాలోని ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్‌పై ఇటీవల ఇరాన్ జరిపిన భీకర దాడి వెనుక రష్యా ప్రమేయం ఉందన్న అనుమానాలు అంతర్జాతీయంగా కలకలం రేపుతున్నాయి. ఇరాన్ ప్రయోగించిన మిస్సైళ్లు అత్యంత ..మిగతా 2లో

# యుద్ధం వల్ల ఎలాంటి పరిస్థితి తలెత్తినా భారతీయులు ఐక్యంగా ఎదుర్కొంటారు: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి...

మోదీ తెలిపారు.

**జల వనరుల సంరక్షణ కీలకం**

'నీటిని సంరక్షించాలనే భారతీయుల గొప్ప సంకల్పాన్ని పునరుద్ధాటించాల్సిన సమయం ఇది. ఇందుకోసం 11 ఏళ్ల క్రితం భారత ప్రభుత్వం మొదలుపెట్టిన ప్రచార కార్యక్రమం అద్భుత ఫలితాలను అందించింది. దేశవ్యాప్తంగా జల పరిరక్షణకు దోహదపడే మౌలిక సదుపాయాల నిర్మాణం జరిగింది. కృత్రిమంగా నీటి నిల్వకు ఉపయోగపడే దాదాపు



50 లక్షల నిర్మాణాలు అందుబాటులోకి వచ్చాయి. అమృత్ సరోవర్ కార్యక్రమం ద్వారా భారతదేశంలో దాదాపు 70వేల నీటి వనరులను కొత్తగా నిర్మించాం. ప్రజా చైతన్యం, ప్రభుత్వ చొరవ వల్లే ఇదంతా సాధ్యమైంది. చాలాచోట్ల పాత చెరువులలోని పూడికను తొలగించి, మళ్లీ వినియోగంలోకి తెచ్చారు. వీలైనంత ఎక్కువ వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు అనువుగా ఆయా చెరువులను మార్చుకున్నారు. జల వనరులను శుభ్రం చేసుకోవడం అనేది రాబోయే వర్షాకాలం కోసం సన్నాహం లాంటిది' అని ప్రధాని మోదీ చెప్పారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్

మొదటి పేజీ తరువాయి...

నుంచి వచ్చిన కడియం శ్రీహరి కేసీఆర్‌కు సరిసమానమైన ప్రజాప్రతినిధి అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కడియం శ్రీహరి నిజాయితీ, నిబద్ధతను ఈ దేశంలోనే ఎవరూ ప్రశ్నించలేరని తెలిపారు. ఆయన పట్ల కౌశిక్‌రెడ్డి ప్రవర్తనను కేటీఆర్, హరీశ్‌రావు సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. ఈ విధానాన్ని ఇక్కడే నిలువరించాలని అభిప్రాయపడ్డారు. కౌశిక్‌రెడ్డి ప్రవర్తనను ఇప్పుడు సభ క్షమిస్తే భవిష్యత్‌లో సభలో కత్తిపోట్లు, కుస్తీలపోటీ జరగాల్సిన పరిస్థితి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యులు చర్చలో పాల్గొని సహకరిస్తే వారిని సభలో కొనసాగించండి లేదంటే, సభ వ్యవహారాలు నిర్వహించుకునేందుకు వీలుగా వారిని సభ నుంచి రెండురోజులు సస్పెండ్ చేయండి అని విజ్ఞప్తి చేశారు.బీఆర్ఎస్ పాలనలో దొరలకే పాలన పగ్గాలు కట్టబెట్టారన్న సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు దళిత వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని మండిపడ్డారు. దళితుడు ఆర్థిక మంత్రి, ఉపముఖ్యమంత్రిగా ఉండవద్దని వారి ఆలోచన ఉందన్న ఆయన రాజ్యాలు ఏలడం వారి హక్కు అంట చేపలు, గొర్రెలు పెంచడం మా హక్కు అనే విధంగా వారు ప్రవర్తిస్తున్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపులపై నినాదాలు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు.

ఆధారాలుంటే సీబీసీఐడీకి ఇవ్వండి వివక్షతో కులాన్ని అవమానిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీలో గెలిచిన వారిని బీఆర్ఎస్ మంత్రులను చేసిందని గుర్తుచేశారు. పార్టీ ఫిరాయించినవారు, ఇవాళ నినాదాలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తీసుకుని మంత్రులను చేశారన్నారు. పార్టీ ఫిరాయించిన వారే మంత్రి సీతక్కను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. దుష్టసంప్రదాయానికి పునాది వేసిందే బీఆర్ఎస్ పార్టీ అని జాతిపితలమని వారికి వారే సర్టిఫికెట్లు ఇచ్చుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డైనా, తన కుటుంబసభ్యులైన అక్రమాలకు పాల్పడినట్లు ఆధారాలు ఉంటే సీబీసీఐడీ ముందుపెట్టండని సవాల్ విసిరారు.

ఏ పార్టీ వారో చెప్పాలని అడిగారు : కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పొంగులేటి అంశంపై సభాసంఘం వేయాలని తాము డిమాండ్ చేస్తే ఆ అంశాన్ని వదిలేసి సీఎం కులాల ప్రస్తావన తీసుకువచ్చారని తెలిపారు. కడియం, దానం ఏ పార్టీ సభ్యులని వారికి మాట్లాడే అవకాశం ఇచ్చారని ప్రశ్నించారు. వారు ఏ పార్టీ వాళ్లో చెప్పాలని మాత్రమే కౌశిక్‌రెడ్డి అడిగారని అన్నారు. ఈ ప్రభుత్వంలో అసెంబ్లీలో ఏ కమిటీలు లేవని పేర్కొన్నారు.

# పాల ఉత్పత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి

## తెలంగాణ రైతు సంఘం

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 29(ప్రభాత ఉదయం)**

పాలు ఉత్పత్తి చేసే పాడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం నాయకుడు ఏ వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీరెల్లి రూట్లో పాల ఉత్పత్తిదారుల రైతులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలు ఉత్పత్తి చేసే పాడి రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.విజయ డైరీ ద్వారా ప్రభుత్వమే పాడి రైతుల నుండి పాలను సేకరించాలని, వారానికోసారి నగదును రైతులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల నుండి పాలను దిగుమతి చేసుకోవడం ద్వారా, అప్పులు చేసి డైరీలను నిర్వహిస్తున్న స్థానిక పాడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పాలు ఉత్పత్తి చేసే పాడి రైతులకు ప్రభుత్వం ఉచిత దానాను సరఫరా చేయాలని, పాల ఉత్పత్తిని పెంచేందుకు అవసరమైన ఆవులు, గేదెలను ప్రభుత్వమే సబ్సిడీపై అందించాలని డిమాండ్ చేశారు. పాడి రైతులకు బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలను అందించి ప్రోత్సాహం అందించాలని డిమాండ్ చేశారు.పాడి రైతులను ప్రోత్సహించడం ద్వారా పాల ఉత్పత్తి పెరిగి,నిరుద్యోగం తగ్గి పాల కల్తీని కూడా నిరోధించడానికి



అవకాశం ఉంటుందన్నారు. అనంతరం 17 మందితో జోగులాంబ గద్వాల జిల్లా పాల ఉత్పత్తిదారుల (సొసైటీ) సంఘం ఏర్పాటు చేశారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఏ వెంకటస్వామి, అధ్యక్షుడిగా మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పెద్ద పరుషరాముడు, కోశాధికారిగా రఘు,ఉపాధ్యక్షులుగా గడ్డం శీను,బోజేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా వీరేష్, నీలం నరసింహ, ప్రచార కార్యదర్శులుగా పాల నరేష్, వీరేష్ యాదవ్, సలహాదారులుగా రవీందర్ నాయుడు, సుధాకర్, కమిటీ సభ్యులుగా చెన్నారెడ్డి, లక్ష్మన్న, పరుశరాముడు, మహబూబ్, సందీప్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ... పాడి రైతులంతా సంఘటితంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఐక్య పోరాటాల ద్వారా పాడి రైతులు తమ హక్కులు సాధించుకో గలరని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, పాడి రైతులు ఎన్. శ్రీధర్, రంగస్వామి, రామకృష్ణ, శ్రీహరి, నర్సింహ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.



మట్టల ఆదివారం ప్రార్థనలలో పాల్గొన్న పాస్టర్ మంగలారం ప్రేమ్ కుమార్, సంఘ సభ్యులు

# గండిపేట్ జీసస్ క్రైస్ట్ ఫెలోషిప్ చర్చ్‌లో ఘనంగా మట్టల ఆదివారం ప్రార్థనలు

**గండిపేట్, మార్చి 29 (ప్రభాత ఉదయం)**

గండిపేట జీసస్ క్రైస్ట్ ఫెలోషిప్ చర్చ్ లో ఆదివారం మట్టల (ఫామ్) ఆదివారం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ ఎం ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈత మట్టలను చేత పట్టుకొని యేసు ప్రభువుకు హోసన్నా జయం.... హోసన్నా జయం అంటూ పాటలు పాడారు. యెరూషలేములో కట్టబడిన గాడిదను, గాడిదపిల్లను తొలుక రండని శిష్యులకు ఆజ్ఞాపించాడని, ఆయన గాడిదపై ఊరేగింపుగా వెళ్లగా అక్కడున్న ప్రజలందరూ హోసన్నా జయం ...హోసన్నా జయం అంటూ కేకలు వేస్తూ పాటలు పాడారని గుర్తు చేశారు. నేడు అనేక చెడు అలవాట్లు కలిగిన వారికి విముక్తి కలిగించడానికి యేసు ప్రభువు సిద్ధంగా ఉన్నారని, ఆయన దగ్గరకు రావాలని కోరారు. ఈ ప్రార్థన లలో పాస్టరమ్మ ఎం ప్రియ కళ, పాస్టర్ ఎ కృష్ణ, సంఘ పెద్దలు కె అశోక్ కుమార్, కె జాషువా, ఎం హానోక్, ప్రమీల, విక్టోరియా, పుష్ప లత లు పాల్గొన్నారు.





# రామేశ్వరంబండ సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### రామేశ్వరంబండ జిహెచ్ఎంసి ఇంద్రపురి కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**పటాన్ చెరు, మార్చి 29 (ప్రభాత ఉదయం):**

ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం రామేశ్వరంబండ పరిధిలోని ఇంద్రపురి కాలనీలో పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో రామేశ్వరంబండ పరిధిలోని నాలుగు వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు భారీ విజయాన్ని అందించడం పట్ల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రతి హామీ నెరవేర్చేందుకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయించడంతోపాటు నిర్దేశించిన లక్ష్యంలోగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రమీల, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, వైస్ చైర్మన్ హరీష్ రెడ్డి, కౌన్సిలర్లు అంతిరెడ్డి, రమేష్, వంకదోత్ రమేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# గన్ పార్కు వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన

మొదటి పేజీ తరువాయి...

లేఖ రాస్తే విచారణ జరుపుతామని శాసనసభలో స్వయంగా సీఎం ప్రకటించారని, కాంగ్రెస్ పాలనలో జరిగిన కుంభకోణాల వివరాలు అందిస్తున్నామని ఆ లేఖతో పేర్కొన్నారు. మాటపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఈ కుంభకోణాలపై వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, ఇందులో ప్రమేయం ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజాధనాన్ని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి : అంతకుముందు రాఘవ కన్‌స్ట్రక్షన్స్ వ్యవహారంపై సభా సంఘం వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అక్రమ మైనింగ్ చేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వెంటనే బర్తరఫ్ చెయ్యాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. ఆ పార్టీ నేతలు హరీశ్‌రావు, కేటీఆర్ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. శాసనసభ సమావేశాలకు వెళ్తూ ప్లకార్డులు ప్రదర్శించి ఆందోళనకు దిగారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమాలపై ఆధారాలతో సహా బయట పెట్టామని, అవినీతి మంత్రిపై హౌస్ కమిటీ వెయ్యాలని, అవసరమైతే సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడిన ఇతర సంస్థలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై ఎందుకు అలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తప్పుచేయకపోతే భయమెందుకని నిలదీశారు. ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూసి, దిగి రాకపోతే గవర్నర్‌ను కలిసి చర్యలు తీసుకోవాలని అడుగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి కుటుంబాన్ని ఎందుకు కాపాడాలని ప్రయత్నం చేస్తున్నారని ప్రశ్నించారు. మెట్రో భూముల అంశంపై ప్రభుత్వ చర్యలను కేటీఆర్ తప్పుబట్టారు. కాంగ్రెస్ అడ్డగోలు పాలనపై బీజేపీ మద్దతు ఇస్తున్నట్లు ఉందని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై పోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ తేల్చిచెప్పారు.

"రాఘవ కన్‌స్ట్రక్షన్స్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దూరపు బంధువులది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారు. అక్రమం జరిగింది వాస్తవమని ముఖ్యమంత్రి ఒప్పుకున్నారు. ముఖ్యమంత్రి వాటా ఉన్నందుకు చర్య తీసుకోవడం లేదా? మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని బర్తరఫ్ చేయాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూస్తాం. ప్రభుత్వం దిగిరాకపోతే గవర్నర్‌ను కలుస్తాం. గవర్నర్‌ను కలిసి పొంగులేటిని బర్తరఫ్ చేసి చర్యలు తీసుకోవాలని కోరతాం" – కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే

# ఇరాన్‌తో యుద్ధం: అమెరికాకు భారీ ఎదురుదెబ్బ..

మొదటి పేజీ తరువాయి...

ఖచ్చితత్వంతో అమెరికాకు చెందిన కీలక విమానాలను లక్ష్యంగా చేసుకోవడం వెనుక రష్యా అందించిన శాటిలైట్ సమాచారమే కారణమని నిపుణులు భావిస్తున్నారు. ఇరాన్ దాడికి కొన్ని రోజుల ముందే రష్యా తన ఉపగ్రహాల ద్వారా ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్‌కు సంబంధించిన అత్యంత స్పష్టమైన చిత్రాలను తీసినట్లు ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. ఈ సమాచారాన్ని రష్యా నేరుగా ఇరాన్‌కు అందజేసిందని సమాచారం. ఈ దాడిలో అమెరికా వైమానిక దళానికి చెందిన అత్యంత కీలకమైన ఇ-3 సెంట్రీ (ఇాబౌబాజు) నిఘా విమానం పూర్తిగా ధ్వంసమైందని తెలుస్తోంది. శత్రువుల విమానాలను, మిస్సైళ్లను వందల కిలోమీటర్ల దూరం నుంచే గుర్తించే ఈ విమానం అమెరికా రక్షణ వ్యవస్థలో అత్యంత కీలకమైంది. దీనితో పాటు మరికొన్ని రీఫ్యూయలింగ్ విమానాలు కూడా దెబ్బతిన్నాయి. సాధారణంగా ఇరాన్ ప్రయోగించే మిస్సైళ్లు ఇంత ఖచ్చితత్వంతో లక్ష్యాలను తాకవు. అయితే, తాజా దాడిలో విమానాలు పార్క్ చేసిన ప్రదేశాలను సరిగ్గా గుర్తించి దాడి చేయడం చూస్తుంటే, ఇరాన్‌కు వెలుపలి నుంచి (రష్యా లేదా చైనా) బలమైన ఇంటెలిజెన్స్ సాయం అందిందని స్పష్టమవుతోంది. ఈ దాడిలో సుమారు 10 నుండి 12 మంది అమెరికా సైనికులు గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరియు రక్షణ శాఖ ఈ ఉద్రిక్తతలను ఎలా ఎదుర్కొంటారనేది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది.



# ప్రతీ ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి

## ధరూర్ గ్రామ సర్పంచ్ డి.ఆర్.విజయ్ కుమార్..

**గద్వాల జిల్లా ప్రతినిధి(ధరూర్), మార్చి 29 (ప్రభాత ఉదయం)**

రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతీ ఒక్కరూ రక్తదానమునకు ముందుకు రావాలని ధరూర్ గ్రామ సర్పంచ్ డి.ఆర్.విజయ్ కుమార్ పిలుపునిచ్చారు.ధరూర్ మండల కేంద్రంలోని శక్తి కాంప్లెక్స్ వద్ద గద్వాల ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో బ్లడ్ డోనర్ ఆర్గనైజర్ ధరూర్ రవి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని లిగద్వాల ఏరియా ఆసుపత్రి సుపరిడెంట్ నవీన్ క్రాంతి, గ్రామ సర్పంచ్ డి.ఆర్.విజయ్ కుమార్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులకు రక్తం ఎంతో అవసరమవుతుందని,దాతల నుండి సేకరించిన రక్తాన్ని వారికి అందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడుతున్నారన్నారు.ప్రతీ ఒక్కరూ వారి పుట్టినరోజు,పెళ్లిరోజు వంటి సమయాలలో రక్తదానం చేయడం ఒక అలవాటుగా చేసుకోవాలన్నారు.రక్తదాన శిబిరానికి రక్తదానం చేసేందుకు 20 యూనిట్ల రక్తం రావడం అభినందనీయమన్నారు.ఒకరి రక్తదానం ద్వారా 6 గురి వ్యక్తులను ప్రాణాపాయం నుండి కాపాడవచ్చన్నారు. రక్తం నుండి ప్లాస్మా, ప్లేట్ లెట్లు, ఎర్ర,తెల్ల రక్త కణాలు వంటి కంపోనెంట్లు అందించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్టు యునియన్ రాష్ట్ర నాయకులు డి.శ్యామ్,రిపోర్టర్ కంసాలి రవి,సీతారాములు,నౌషాద్,శ్రీధర్,భాస్కర్ రెడ్డి, రామకృష్ణ, బాలరాజు నాయుడు, చాకలి రవి,సంజీవ్,గోపి,దశరథం,సవారన్న,పరుశ,బ్లడ్ బ్యాంక్ పిఆర్ఓ రాకేష్,వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు..

# ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఆధ్వర్యంలో కాటేదాన్ అమ్మ గార్డెన్స్ లో న్యాజ్

**బుద్వేల్, మార్చి 29 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం కాటేదాన్ అమ్మ గార్డెన్స్లో న్యాజ్ కార్యక్రమం నిర్వహించారు. షాద్ నగర్ జహంగీర్ పీర్ దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం అక్కడినుంచి తెచ్చిన నీటి తో వంటలు చేసి అన్నదానం చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి వందల సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రకాశ్ గౌడ్ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు నాయకులు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మా కుటుంబం తరపున న్యాజ్ ను ఏర్పాటు చేసి నియోజకవర్గం ప్రజలకు అన్నదానం చేయడం ఆనవాయితీగా వస్తుం దన్నారు. అందరు బాగుండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానన్నారు.



ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను సన్మానిస్తున్న పెండ్యాల సాయి మల్లిక్



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో మాజీ కార్పొరేటర్ టి ప్రేమదాస్ గౌడ్



రాహుల్ గ్రాండ్యూర్ అపార్ట్మెంట్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షిస్తున్న బిజెపి నాయకులు

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంతోనే దేశం సమగ్ర అభివృద్ధి

**బిజెపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ ఎన్ మల్లారెడ్డి**

**రాజేంద్రనగర్, మార్చి 29 (ప్రభాత ఉదయం)**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం శాంతి సామరస్యాలతో పాటు దేశ సమగ్రత తో ముందుకు వెళుతుందని బిజెపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నార గూడెం మల్లారెడ్డి అన్నారు. ఆదివారం అత్తాపూర్ సర్కిల్ పరిధిలోనిఉప్పరపల్లి రాహుల్ గ్రాండ్యూర్ అపార్ట్మెంట్ లో బిజెపి నాయకురాలు నాగమణి ఇంట్లో మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ... బిజెపితోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఒకవైపు ప్రపంచంలో యుద్ధాలతో అతలా కుట్టడంతో ప్రజలు అల్లాడుతుంటే భారతదేశం లోని ప్రజలు శాంతితో జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రతి బిజెపి నాయకుడు కార్యకర్త కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపడుతున్న ప్రగతి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సులిగే విఠల్, బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మేకల వనితారెడ్డి, బిజెపి నాయకులు మల్లేష్ చారి, కీర్తి శ్రీనివాస్,అల్లి యాదగిరి, విఠల్, అసోసియేషన్ ప్రతినిధి యాదయ్య తదితరులు

## నేడు రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ ఎన్నికలు

**బుద్వేల్, మార్చి 29 (ప్రభాత ఉదయం)**



న్యాయవాది శీలం వెంకట్ రెడ్డి

ఉప్పర్పల్లిలో గల రాజేంద్రనగర్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలను సోమవారం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారి శీలం వెంకట్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మీడియా కు వివరాలను వెల్లడించారు. 2026-27 సంవత్సరానికి గాను రాజేంద్రనగర్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలను సోమవారం నిర్వహిసు న్నామన్నారు. ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ ఎన్నికలు జరుగుతాయన్నారు. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. అధ్యక్ష పదవి కోసం న్యాయవాదులు రవికాంత్ రెడ్డి, సుదర్శన్, రియాజ్ పాషలు పోటీ పడుతున్నారన్నారు. ప్రధాన కార్యదర్శి పదవి కి బి.నర్సింహ్మా చారి, తలారి శ్రీశైలం, కోరని వరప్రసాద్ లు పోటీలో ఉ న్నారన్నారు. కార్యవర్గ సభ్యులుగా ఎం రాజు, రజనీకాంత్ గౌడ్, ఆర్ రజనీకాంత్, జి శ్రీకాంత్ లు పోటీ చేసు న్నారన్నారు. మిగతా పదవులకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు.



ఐజేయు ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన వై.నరేందర్ రెడ్డి

## నరేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన రంగారెడ్డి టి యు డబ్ల్యూ జే అధ్యక్షులు సలీం , రాష్ట్ర నాయకులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,మార్చి29(ప్రభాత ఉదయం)**

ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షుడిగా వై.నరేందర్ రెడ్డి ఎన్నికయ్యారు.ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ )11వ ప్లీనరీ సమావేశాలు విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రియ కళాక్షేత్రంలో రెండు రోజుల పాటు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆదివారం నూతన జాతీయ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ప్లీనరీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుతో పాటు,కేంద్ర మంత్రి పేమ్మసాని చంద్రశేఖర్,రాష్ట్ర మంత్రులు పార్థ సారథి,నిమ్మల రామకృష్ణ ,టీడీపీ పార్లమెంటరీ నేత శ్రీకృష్ణ దేవరాయులు,ఎంపీ అప్పల నాయుడు,మాజీ కేంద్ర మంత్రి ఎమ్మెల్యే సుజనా చౌదరి,ఎమ్మెల్యేలు,రెండు తెలుగు రాష్టాల మీడియా అకాడమీ చైర్మన్లు కే. శ్రీనివాస్ రెడ్డి,ఆలపాటి సురేష్,మాజీ జాతీయ అధ్యక్షులు దేవులపల్లి అమర్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు విరహత్ అలీ,రామ్ నారాయణ,25 రాష్టాల నుండి ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.ఈ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాకు చెందిన ప్రముఖ జర్నలిస్ట్ నేత వై.నరేందర్ రెడ్డి జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనకు ఈ పదవి లభించడంతో తెలంగాణ ముఖ్యంగా రంగారెడ్డి జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.మొయినాబాద్ మండలం కనక మామిడి గ్రామానికి చెందిన నరేందర్ రెడ్డి గత అనేక దశబ్దాలుగా వివిధ ప్రముఖ దినపత్రికలలో పనిచేసి ప్రస్తుతం ముద్ర పత్రిక ఎడిటర్ గా పనిచేస్తున్నారు. అదేవిదంగా యూనియన్ లో అనేక సంవత్సరాలనుండి వివిధ పదవులు నిర్వహించి కీలక పాత్ర పోషిస్తున్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడ పనిచేశారు.ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బాల్ రాజ్ గౌడ్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా,జాతీయ కౌన్సిల్ సభ్యులు ప్రవీణ్ కుమార్,శివ కుమార్,నాగేంద్రచారి,తదితరులు నరేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.నరేందర్ రెడ్డి ఎన్నికతో తెలంగాణ జర్నలిస్టుల ప్రతిష్ట మరింత పెరిగిందని వారు అభిప్రాయపడ్డారు.రంగారెడ్డి చరిత్రలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ లో కీలక బాధ్యత చేపట్టబోతున్న నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిదంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు బల్విందర్ సింగ్ జమ్మూ,సోమ సుందర్ లకు,ఈసి సభ్యులగా ఎన్నికైన సత్యనారాయణ,శేఖర్,అజిత, శ్రీనివాస్,లకు కూడా శు భాకాంక్షలు తెలిపారు.



మైలార్ దేవుపల్లి డివిజన్ లో మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించిన బిజెపి నాయకులు

## బిజెపితోనే దేశ సమగ్ర అభివృద్ధి

**డివిజన్ బిజెపి అధ్యక్షులు వినయ్ కుమార్ రెడ్డి**

**రాజేంద్రనగర్,మార్చి29(ప్రభాత ఉదయం)**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్ కీ బాక్స్ కార్యక్రమంతో దేశ ప్రజలందరికీ మరింత దగ్గరవుతున్నారని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడికే రాజు అన్నారు.మైలార్ దేవ్ పల్లి బీజేపీ ఆధ్వర్యంలో దుర్గానగర్లో మన్ కీ బాత్ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమాన్ని దుర్గానగర్లోని బొమ్మరాజు నరసింహగారి నివాసంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మైలార్ దేవ్ పల్లి బీజేపీ డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు,కార్యకర్తలు ప్రధాన మంత్రి ప్రసంగాన్ని శ్రద్ధగా విని,ఆయన సూచించిన అంశాలపై చర్చించారు.ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తన ప్రసంగంలో దేశ అభివృద్ధి,యువత పాత్ర,స్వచ్ఛ భారత్,ఆత్మనిర్భర్ భారత్,మహిళా సాధికారత,స్టార్ట్-అప్స్ ప్రోత్సాహం,పర్యావరణ పరిరక్షణ వంటి కీలక అంశాలపై ప్రస్తావించారు.ఈ సందర్భంగా సూరెడ్డి వినయ్ రెడ్డి మాట్లాడుతూ...ప్రధాన మంత్రి ఆలోచనలు ప్రతి ఇంటికీ చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని,సమాజ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమం అనంతరం నాయకులు,కార్యకర్తలు దుర్గానగర్ బస్తీలో పర్యటన నిర్వహించి,ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బల్లా శ్రీనివాస్ యాదవ్,ఆదికే మహేందర్,గుదూరి అంజి,దీకొండ వేణు, వల్లూరి నిఖిల్,వల్లూరి బాబూజీ,కొండాల,సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కాటేడాన్ లో గల బిజెపి కార్యాలయంలో మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షిస్తున్న బిజెపి నేత తోకల శ్రీనివాసరెడ్డి

## ప్రధాని మోడీ సందేశాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో నిరంతరం ఉండాలి**

**రాజేంద్రనగర్,మార్చి29(ప్ర భాత ఉదయం)**

మన్ కీ బాత్ కార్యక్రమం నిర్వహణ ద్వారా దేశంలో ఇంటా,బయట జరుగుతున్న విషయాలను ప్రధాని మోడీ ప్రజలతో పంచుకుంటున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో డివిజన్ అధ్యక్షులు గోదా పాండుయాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్త సతీశ్ సంగ్మే నివాసంలో దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ 132వ మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని బూత్ నెం 379లో ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా నాయకులు,డివిజన్ నాయకులు కార్యకర్తలతో కలిసి మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు.అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ...అభివృద్ధిలో భారత్ను ప్రపంచ స్థాయిలో నెం.1తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చెబుతున్నారు.పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల వేళ దేశం వ్యూహాత్మకంగా ముందుకు వెళతుందని వివరించారని తెలిపారు.ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయన మనసులోని భావాలను పంచుకున్నారని వెల్లడించారు.పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధాల కారణంగా ప్రధాన ఇంధన రంగాలపై నిరంతరం ప్రభావం పడుతోందని, ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్,డీజిల్ సంక్షోభం ముదురుతోందని భారత ప్రధాని నరేంద్రమోదీ అన్నారని తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.మార్చినెల ప్రపంచ స్థాయిలో అనేక సంఘటనలతో నిండిపోయింది.గతంలో కోవిడ్ కారణంగా ప్రపంచం మొత్తం సుదీర్ఘకాలం పాటు అనేక సమస్యలను ఎదుర్కొన్నాం..కోవిడ్ సంక్షోభం నుండి బయటపడిన తర్వాత ప్రపంచం కొత్త ఆరంభంతో పురోగతి పథంలో పయనిస్తుందని అంతా ఆశించాం..కానీ ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో యుద్ధం,సంఘర్షణ పరిస్థితులు నిరంతరం తలెత్తుతూనే ఉన్నాయని' తెలిపారని వివరించారుటి20 వరల్డ్ కప్ విజయం జమ్మూకాశ్మీర్ ట్రోఫీ గెలవడం వంటి క్రీడా విజయాలను కూడా కొనియాడారు.సుస్థిర భవిష్యత్తు కోసం దేశంలోని ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంతుగౌడ్,వెంకటరమణ గుప్తా,మజార్ బబ్లూ,భాయ్,డివిజన్ మహిళ మోర్చ అధ్యక్షురాలు ఉడుత లక్ష్మీ,దయానంద్,సాయి భాయ్ భోంస్లే,విజయ్ కుమార్,శివ,విజయ్,ఎన్ను శంకర్ రెడ్డి,రమేష్ రెడ్డి,రామరావు,కిరణ్,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫామ్ హౌజ్లలో మద్యం సేవిస్తున్నారా..అనుమతులు తప్పనిసరి

**శంషాబాద్ ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ గండ్ర దేవేందర్ రావు**

**బుద్వేల్, మార్చి 29 (ప్రభాత ఉదయం)**



ఫంక్షన్ హాల్ లు, ఈవెంట్ ఏరియాలు, ఫామ్ హౌస్ లలో మద్యం సేవించాలంటే ఎక్సైజ్ శాఖ అనుమతులు తప్పని సరి అని శంషాబాద్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గండ్ర దేవేందర్ రావు ఓ ప్రకటలో తెలిపారు. అందులోనే డ్యూటీ పెయిడ్ మద్యం మాత్రమే వాడాల్సి ఉంటుందన్నారు. నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం వాడినా, డ్రగ్స్ వాడిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. ఫామ్ హౌజ్ లలో డ్యూటీ పెయిడ్ మద్యం సేవించాలంటే ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జీహెచ్ఎంసీ ప్రాంతాలలో రూ.12 వేలు, జీహెచ్ఎంసీ కానీ ప్రాంతాలలో రూ. 9వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ విషయాన్ని గుర్తుంచుకుని ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ఇతర వివరాలకు 8712658750 నెంబరు లో సంప్రదించవచ్చన్నారు.

# తెలుగుదేశం పుట్టింది సామాజిక విప్లవం కోసం

**తెలుగుదేశం తెలంగాణ అధికార ప్రతినిధి మ్యాడమ్ రామేశ్వరరావు**

**అట్టడుగు వర్గాలకు ఎన్టీఆర్ సముచిత స్థానం..**

**అత్తాపూర్ సర్కిల్లో ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**రాజేంద్రనగర్,మార్చి29(నమస్తే ఉదయం)**







పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలంగాణ రాష్ట్ర తెదేపా అధికార ప్రతినిధి మ్యాడమ్ రామేశ్వర్ రావు అన్నారు.తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు హైదర్ గూడ చౌరస్తాలో మ్యాడమ్ రామేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని జండా ఎగురవేసి,ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తెదేపా అధికార ప్రతినిధి మ్యాడమ్ రామేశ్వర్ రావు మాట్లాడుతూ...పేదవాడి ఆకలి తీర్చడమే ధ్యేయంగా ఎన్టీఆర్ పార్టీని స్థాపించారని,నేటికీ అదే స్ఫూర్తితో పార్టీ ముందుకు సాగుతోందని కొనియాడారు.అన్న నందమూరి తారక రామారావు పేదవానికి కూడు,గూడు,గుడ్డ అందాలనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందని,పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి దేశంలోనే చరిత్ర సృష్టించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని,44 సంవత్సరాలుగా పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ ఎన్ని కష్ట నష్టాలు వచ్చినా జండా వదలకుండా పోరాటాలు చేసిన కార్యకర్తలకు 44వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని మ్యడం రామేశ్వర్ రావు అన్నారు.44 ఏళ్లపాటు తెదేపా విజయవంతంగా కొనసాగుతుందంటే కార్యకర్తలు, నాయకుల త్యాగాల ఫలితమే అన్నారు. దివంగత నేత ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావడం తెలుగు ప్రజలు చేసుకున్న పూర్వజన్మ సుకృతమని తెలిపారు.పార్టీతో రాజకీయాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు.సమాజమే దేవాలయం, ప్రజలే నా దేవుళ్ళు అనే నినాదంతో ప్రతి పేదవాడికి కూడు గూడు, గుడ్డ అనే సంకల్పంతో తెలుగు వాడి ఆత్మగౌరవాన్ని కాపాడటానికి తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. పేదవారి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు పరిచిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు.హాసినిమా రంగంలో ఎంతో బిజీగా ఉన్నా నందమూరి తారక రామారావు నాటి కాంగ్రెస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు టీడీపీని స్థాపించారని అన్నారు.ఎన్టీఆర్ రాజకీయాల్లోనే కాకుండా సినిమా రంగంలో కూడా ఎనలేని కీర్తి సాధించారని,ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు.పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత టీడీపీకి దక్కిందన్నారు.ఎన్టీ రామారావు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు పెన్నిదిగా నిలిచారని చెప్పారు.రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎ.కృష్ణారెడ్డి,ఎస్.రాజ్కుమార్, ఎ.బాల్రాజ్, ఎన్.వెంకటేష్,ఎండీ.ఆజం, కె.కొండారెడ్డి,ఆర్సి బాలప్ప,రాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత ఉదయం

## రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లలలో

# భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు


**బుద్వేల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి)**

రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లలలోని చర్చిలలో ఆదివారం మట్టల ఆదివారం(పాల్మ్ సండే) ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రైస్తవులు అత్యంత పవిత్రమైన రోజుగా మట్టల ఆదివారం ను బావిస్తారు. యేసుక్రీస్తు యెరుషలేము నగరంలోకి గాడిద మీద విజయవంతంగా ప్రవేశించిన సంఘటనకు జ్ఞాపకార్థంగా, ఈస్టర్ పండుగ కు ముందు వచ్చే ఆదివారం మట్టల ఆదివారం ను జరుపుకుంటారు. చర్చీలలో ఖర్జురపు, ఈత మట్టలను చేత బట్టుకుని హోసన్నా అంటు జయధ్యానాలు చేస్తు క్రీస్తును రాజుగా తమ హృదయాలలోకి ఆహ్యానిస్తారు.

**రాజేంద్రనగర్ మన్నా చర్చిలో....**

రాజేంద్రనగర్ మన్నా చర్చిలో పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీహెచ్ ప్రభావతిల ఆధ్వర్యం లో జరిగిన మట్టల ఆదివారం ప్రత్యేక ప్రార్థనలలో తై కాల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకురాలు బుద్వేల్ కు చెందిన సిస్టర్ గోల్కొండ జెరుషా సునీతాజ్ బైబిల్ సందేశాలను వివరించారు. యేసు ప్రభువు తన శిశ్యులకు మీరు సమీపంలోని గ్రామానికి వెళ్లి కట్టబడిన గాడిదను గాడిద పిల్లను తోలుకొని రండి అని ఆజ్ఞాపించి దాని పైన కూర్చుని యెరుషలేము పురవీధులలో తిరుగుతుండగా ఆనాటి ప్రజలు ఆయనకు స్వాగతం పలికిన విషయాన్ని గుర్తు చేశారు. నేడు చర్చిలకు వెళ్తున్న విశ్వాసులు కూడా అనేక సం వత్సరాలుగా చర్చిలకు వస్తున్నా, ఇంకా పాపపు ఆలోచనలు, చెడు మార్గాలను అనుసరిస్తు జీవిస్తున్నట్లయితే వాటిని విడిచిపెట్టాలని సూచించారు. ఆయన రాకడ బహు సమీపంమైయున్నదని గ్రహించి మంచి అలవాట్లతో జీవించాలన్నారు. ఎన్ని సార్లు బైబిల్ వాక్యాలు విన్నప్పటికి పద్దతులు మార్చుకోకపోవడం మ ంచిది కాదన్నారు. యేసు క్రీస్తు చూపిన ప్రేమను ఇతరులకు చూపుతు, తగ్గింపు స్వభావం కలిగి జీవిం చాలన్నారు.


మట్టల ఆదివారం ప్రత్యేక ప్రార్థనలలో పాటలు పాడుతున్న రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్..


బైబిల్ సందేశాలను అందచేస్తున్న సిస్టర్ జెరుషా సునీత్ రాజ్

**వివిధ చర్చీలలో...**

బుద్వేల్ మెథడిస్ట్ చర్చి, బెథెస్తా మిషన్ గాస్పెల్ చర్చి, కోనేటి ప్రార్థన మందిరం తో పాటు పలు చర్చిలలో మట్టల ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. హప్పీహోమ్స్ కాలనీలో గల గాస్పెల్ ట్రంపెట్స్ మినిస్ట్రీస్ లో, అత్తాపూర్ రాక్ చర్చి, ఉప్పర్ పల్లి హోరేబు చిర్చి, హైదరరీడ అగాపే గాస్పెల్ చర్చి, అతా బిపూర్ చర్చిలతో పాటు దుర్గానగర్ ఎలోహిమ్ చర్చి, లక్ష్మీగూడ జీసస్ క్రైస్ట్ ప్రేయర్ ఫెలోషిప్, మధుబన్ కాలనీ బాప్టిస్ట్ చర్చి, కాటేదాన్ కల్వరి సన్నిధి, కర్మేల్ ప్రార్థన మందిరాలలో మట్టల ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు భక్తిశ్రద్దలతో జరిగాయి. పాస్టర్లు రెవరెండ్ కె నతానియేల్, సిస్టర్ ఎస్ యేసుమణి, పాస్టర్ జాన్ బైరోస్, పాస్టర్ ప్రణీత్ బాబు , రెవరెండ్ డాక్టర్ జి విజయభూషణం, రెవరెండ్ ప్యాట్రిక్, రెవరెండ్ కె సుందర్ పాల్, రెవరెండ్ పి స్వర్ణకుమార్, పాస్టర్ సోమారం రాజ్ కుమార్, పాస్టర్ జేపీ పాల్, రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, పాస్టర్ జాన్ వెస్లీ , రెవరెండ్ ఎం విజయ్ కుమార్, పాస్టర్ యేసన్న, పాస్టర్ దినకర్, సిస్టర్ లీనాదేవదాస్, పాస్టర్ బట్టు శ్రీకాంత్, పాస్టర్ ప్రమోద్, పాస్టర్ పాల్ దేవరాజ్ ల ఆధ్వర్యంలో మట్టల ఆదివారం ప్రార్థనలలో పాల్గొన్నారు.






రక్త దానం చేస్తున్న మహిళలు, పురుషులు.. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్ అందచేస్తున్న నిర్వాహకులు

## పెరల్ హైట్స్ అపార్ట్మెంట్స్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం, రక్తదాన శిభిరం

**బుద్వేల్, మార్చి 29 (ప్రభాత ఉదయం)**

హైదర్గూడ లక్ష్మీనగర్ పెరల్ హైట్స్ అపార్ట్మెంట్ లో ఆదివారం ఉచితే ఆరోగ్య శిబిరం తో పాటు రక్తదాన శిబిరాలు నిర్వహించారు. అగర్వాల్ సమాజ్ పచ్చిమ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆ ఆరోగ్య శిబిరం లో వివిధ ఆసుపత్రులకు చెందిన డాక్టర్లు పాల్గొని ప్రజలకు ఆరోగ్య సూత్రాలను వివరించారు. యువకులు, మహిళలు ఈ సందర్భంగా రక్తదానం చేశారు. తలసేమియ సికిల్ సెల్ సొసైటీ, ఉప్పల వెంకయ్య మెమోరియల్ బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు పాల్గొని రక్త సేకరణ చేశారు.




రక్తం దానం చేసిన దాతలకు సర్టిఫికెట్లు ప్రధానం చేస్తున్న అగర్వాల్ సమాజ్ ప్రతినిధులు

## అత్తాపూర్ లక్ష్మీ నగర్ పెరల్ హైట్స్ అపార్ట్మెంట్‌లో ఉచిత రక్తదాన, ఆరోగ్య శిబిరం

**రాజేంద్రనగర్, మార్చి 29(ప్రభాత ఉదయం)**

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ లక్ష్మీ నగర్ పెరల్ హైట్స్ అపార్ట్మెంట్ లో ఉచిత రక్తదాన, ఆరోగ్య శిబిరం నిర్వహించారు.అగర్వాల్ సమాజ్ పశ్చిమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం అత్తాపూర్ లక్ష్మీ నగర్ పెరల్ హైట్స్ అపార్ట్మెంట్లో ఉచిత రక్తదాన, ఆరోగ్య శిబిరం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరంలో పలు ఆసుపత్రులకు చెందిన వైద్యులు, పాల్గొని స్థానికులకు పలు రకాలకు చెందిన వ్యాధులపై అవగాహన కల్పించారు. ఉచిత వైద్యం అందించారు. ఈ సందర్భంగా స్థానికులు, యువకులు రక్తదానం ఇచ్చారు.అగ్రవాల్ సమాజ పశ్చిమాంచల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి థాలస్సీమియా ఒ సికిల్ సెల్ సొసైటీ మరియు వుప్పల వెంకయ్య మెమోరియల్ బ్లడ్ సెంటర్, శివరాంపల్లి సహకారం అందించారు.


రక్తం దానం చేస్తున్న దృశ్యం

## ఆమ్ ఆద్మీ పార్టీ పేదల పక్షాన పోరాడుతుంది : ప్రియాంక కక్కర్

**బుద్వేల్, మార్చి 29 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని, నిరుద్యోగ య వతకు ఉద్యోగాలు లేవని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్ మండిపడ్డారు. ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ హెమ సుదర్శన్ జిల్లోజు అధ్యక్షతన ఆదివారం రాత్రి ఉప్పర్పల్లి హప్పీహోమ్స్ టవర్స్ లో జరిగిన మహిళ జన గర్జన బహిరంగ సభ లో ఆమె పాల్గొని ప్రసంగించారు. విధ్య, వైద్యాన్ని తెలంగాణ ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు. రైతులకు ఎరువులు అందడం లేదని గుర్తు చేశారు. ఢిల్లీ, పంజాబ్ తరహా సుపరిపాలన తెలంగాణ లో రావాలంటే వచ్చే ఎన్నికలలో ఆమ్ ఆద్మి పార్టీని ఆదరించి అండగా నిలవాలన్నారు. మూసీ ప్రక్షాళన పేరుతో పేదలు, మధ్య తరగతి ప్రజల ఇళ్లను కూలుస్తామంటే ఆమ్ ఆద్మీ పార్టీ ఒప్పుకోదన్నారు. ప్రజలకు ప్రత్యామ్నాయ సౌకర్యాలు కల్పించకుండ ఇళ్లను కూలుస్తామంటే ఎలా అని ప్రశ్నించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రోడ్లు గుంతలమయంగా ఉ న్నాయని, డ్రైనేజీ కాలువలు పొంగి పారుతున్నాయన్నారు.






ఉప్పర్ పల్లి హాపీ హోమ్స్ టవర్స్ లో జరిగిన మహిళా జన గర్జన సభలో పాల్గొన్న ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్, రాష్ట్ర కన్వీనర్ హేమా సుదర్శన్ జిల్లోజు

చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరెడ్డి గెలిచిన తర్వాత ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ స్వంత ఆస్తులను కా పాడుకోవడం కోసం పార్టీ మారారని, ప్రజల మీద ఉన్న ప్రేమ నియోజకవర్గం అభివృద్ధి కోసం కాదన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర వర్కింగ్ కన్వీనర్ బుర్ర రాము గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ అన్సారి, కోశాధికారి మహ్మద్ సోహెల్, సంయుక్త కార్యదర్శి హెదర్, ఉప కోశాధికారి జావేద్ షరీఫ్, కమిటీ సభ్యులు కమిటీ సభ్యులు పెద్ద సం ఖ్యలో పాల్గొన్నారు.


గ్రామ సంకీర్తన లో పాల్గొన్న హిందూ సమ్మేళనం ప్రతినిధులు

## ఏప్రిల్ 4వ తేదీ హిందు సమ్మేళనంను విజయవంతం చేయాలి

**బుద్వేల్, మార్చి 29 (ప్రభాత ఉదయం)**


ఏప్రిల్ 4వ తేదీన సాయంత్రం 5 గంటలకు రాజేంద్రనగర్ హరిహర క్షేత్రం ఆవరణలో నిర్వహించనున్న హింధు సమ్మేళనాన్ని విజయవంతం చేయాలంటు ఆదివారం ఉదయం రాజేంద్రనగర్ పుర వీధులలో గ్రామ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీధి వీధి తిరుగుతు పాటలు పాడారు. మహిళలు ఇంటింటికి వెళ్లి కడప కు బొట్లు పెట్టి హింధు సమ్మేళనానికి హాజరు కావాలని కోరారు. హింధువులను ఒకతాటిపైకి తెచ్చి సనాతన ధర్మం పరిరక్షణ కోసం, భవిష్యత్ తరాలకు ఆధ్యాత్మిక విలువలు అందించేందుకు హిందు సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హింధు సమ్మేళనం నిర్వాహక కమిటీ ప్రతినిధులు పెంద్యాల రామక్రిష్ణ, మన్నె మహాత్మారావు, బ్రహ్మణపల్లి బాల్ రాజు, వేముల రామక్రిష్ణ, ఈ శ్రీకాంత్, యాదగిరి, డంగు నర్సిం హ్మరాజు, వెంకటేశ్, వేముల బాలు తదితరులు పాల్గొన్నారు.


టీడీపీ వ్యవస్థాపకులు ఎన్ టీ ఆర్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న టీడీపీ నాయకులు

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు

**బుద్వేల్, మార్చి 29 (ప్రభాత ఉదయం)**

పేద, బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం తీసుకువచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని టీడీపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి మ్యాడం రామేశ్వర్ రావు అన్నారు. టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదర్గూడ లో పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామరావు చిత్రపటానికి పూల మాలలు వేసి పార్టీ జెండాను ఎగురవేశారు. ప్రజలలో రాజకీయ చైతన్యం వచ్చింది తెలుగుదేశం ద్వారానే అన్నారు. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ తెలంగాణ లో పూర్వ వైభవం పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎ క్రిష్ణారెడ్డి, సోమారం రాజ్ కుమార్, ఎ బాల్ రాజ్, ఎన్ వెంకటేశ్, ఎం డీ ఆజం, కె కొండారెడ్డి, ఆర్ బాలప్ప, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ఉల్లాస్ పరీక్ష నిర్వాహణలో డాక్టర్ స్వాతి

## అక్షరరాస్యత పెంపొందించడానికి పురుషులు, గృహిణీలకు చదువు

**బుద్వేల్, మార్చి 29 (ప్రభాత ఉదయం)**

ప్రతి ఒక్కరికి చదువు రావాలని, అందరు అక్షరాస్యులు కావాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉల్లాస్ పేరుతో మహిళా సంఘాల సభ్యులకు, గృహిణీలకు, పురుషులకు చదువు నేర్పిస్తుందని రాజేంద్రనగర్ అర్బన్ కమ్యూనిటీ డవలప్మెంట్ డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ స్వాతి తెలిపారు. అందులో బాగంగా మూడు నెలల క్రితం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మహిళలకు, మహిళా సంఘాల ప్రతినిధులకు, గృహిణీలకు పుస్తకాలు ఇచ్చి రాయడం, చదవడం నేర్చుకునేలా ప్రోత్సహించడం జరిగిందన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ లో ఉన్న రీసోర్స్ పర్సన్ల చేత చదువు చెప్పిం చడం జరిగిందన్నారు. అమ్మకు చదువు అనే నినాధంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అలా చదువుకున్న వారందరికి ఆదివారం శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉల్లాస్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరీక్షలలో 199 మంది పాల్గొన్నారన్నారు. వారిలో 131 మంది మహళలు, 68మంది పురుషులు ఉన్నారన్నారు. రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి రాజేంద్రనగర్ సర్కిల్ రీసోర్స్ పర్సన్ల ఆధ్వర్యంలో ఈ పరీక్షలు జరిగాయన్నారు. పెద్దలకు అక్షరాస్యత, జీవితాంత విద్యపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

## టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎస్ ఎం హుస్సేనీ ముజీబ్‌కు అభినందనలు

**బుద్వేల్, మార్చి 29 (ప్రభాత ఉదయం)**

టీఎన్జవోస్ కేంద్ర సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాజేంద్రనగర్ కు చెందిన ఎస్ ఎం హుస్సేనీ ముజీబ్ ఏకగ్రీవంగా నియమితులు కావడం పట్ల రాజేంద్రనగర్ ప్రజలు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. టీఎన్జవోస్ కేంద్ర సంఘంలో అంచెలంచెలుగా పైకెదిగిన ఎస్ఎం హుస్సేనీ ముజీబ్ నిరంతరం ఉద్యోగుల హక్కుల కోసం పాటుపడుతున్నారన్నారు. గత కమిటీ లో మధ్యంతరం గా టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ముజీబ్ ఈ రోజు నుంచి మరో మూడు సంవత్సరాల పాటు ఆ బాధ్యతలో కొనసాగనుండటం ఉద్యోగ వర్గాలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఎస్ఎం హుస్సేనీ మ జీబ్ కు అభినందనలు తెలిపిన వారిలో ఉద్యోగ సంఘాల నాయకులు ఎం ఎ నయీమ్, జహంగీర్, ఎం శ్రీనివాస్ యాదవ్, ఎస్ యాదయ్య ముదిరాజ్, ఎం రాజు, ఎస్ జయరాం, జి పరమేశ్, జి అంజయ్య గౌడ్, మజ్లిస్ నాయకులు షేక్ రియాజ్ లు ఉన్నారు.


ఎస్ ఎం హుస్సేనీ ముజీబ్

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# శేరిలింగంపల్లిలో 'రాజీ' రాజకీయం







## పారదర్శకతకు పాతర.. అవినీతికి హారతి!

## ప్రశ్నించే గొంతుకలకు ఏమైంది? పోరాటాల గడ్డపై నాయకుల మౌనరాగం!

## ముక్కలైన మున్సిపాలిటీ.. మూగబోయిన మేధావి వర్గం

**శేరిలింగంపల్లి : మార్చి 28, ( ప్రభాత ఉదయం)**

తెలంగాణ.. పోరాటాలతో సాధించుకున్న రాష్ట్రం. నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాగిన ఆ ఉద్యమంలో శేరిలింగంపల్లి ప్రజలు మేము సైతం అంటూ ఉప్పెనలా పోరాటంలో కదం కలిపారు. కానీ పదేళ్లు గడవకముందే ఇక్కడి రాజకీయాలు రంగు మార్చుకున్నాయి. ఒకప్పుడు సమస్యలపై గర్జించిన నేతలు నేడు 'అధికారమే పరమావధి'గా మౌనం పాటిస్తున్నారు. అభివృద్ధి పనుల్లో అవినీతి రాజ్యమేలుతున్నా, పాలనాపరమైన మార్పులు అస్తవ్యస్తంగా జరుగుతున్నా.. ప్రశ్నించాల్సిన రాజకీయ పార్టీలు, మేధావి వర్గం 'రాజీ' బాట పట్టడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ని మూడు ముక్కలు చేసిన నాయకులు ముగ నిద్రపోతున్నారు. మూడు పోలీస్ కమిషనరేట్లను నాలుగులుగా చీల్చిన నాయకులు మేధావులు నోరు మెదపలేదు. నాలుగు ముక్కలుగా మార్చిన ఏ రాజకీయ పార్టీ నాయకుడు ప్రశ్నించిన దాఖలు లేవు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ( జిహెచ్ఎంసి ) పరిధిని ఎలాంటి శాస్త్రీయత లేకుండా జోన్ల విభజన జరిగిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాలనను ప్రజలకు చేరువ చేయాల్సింది పోయి, రాజకీయ ప్రయోజనాల కోసం మున్సిపల్ పరిధిని ముక్కలు చేయడంపై మేధావులు నోరు మెదపకపోవడం శోచనీయం.

**పోలీసు కమిషనరేట్ల విభజన**

సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ పోలీసు కమిషనరేట్లతో పాటు ఫ్యూచర్ సిటీగా విభజించిన తీరు భద్రత కంటే రాజకీయ సమీకరణలకే ప్రాధాన్యత ఇచ్చినట్లు కనిపిస్తోంది. నాలుగు ముక్కలుగా మారిన ఈ వ్యవస్థలో సమన్వయం కరువైందన్న ఆవేదన ప్రజల్లో ఉంది.

**గుర్తు తుడిచేసిన పేరు మార్పులు**

చందానగర్ సర్కిల్‌ను మియాపూర్ సర్కిల్‌గా మార్చడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటి? దశాబ్దాల చరిత్ర కలిగిన పేర్లను మార్చుతుంటే స్థానిక నేతలు మౌనం పాటించడం వారి నిస్సహాయతకు నిదర్శనం.

**భజన పరుల రాజ్యమేలుతోంది!**

శేరిలింగంపల్లిలో ఇప్పుడు ఒక వింత ధోరణి కనిపిస్తోంది. ఏ పార్టీ అధికారంలో ఉంటే, ప్రతిపక్షంలో ఉండాల్సిన నేతలు ఆ పార్టీ పంచన చేరి భజన పరులుగా మారిపోతున్నారు. ఫ్లై ఓవర్ అండర్ పాస్ పనుల నుంచి రోడ్ల నిర్మాణం వరకు కోట్లాది రూపాయల అభివృద్ధి పనుల్లో అవినీతి జరుగుతున్నా, ప్రశ్నించే నాథుడే లేడు.

**సొంత లాభం - లోక నష్టం:**

రాజకీయ పార్టీల నేతలు ప్రజా సమస్యల కంటే తమ వ్యాపార సామ్రాజ్యాలను కాపాడుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. రియల్ ఎస్టేట్ లాబీయింగ్, సెటిల్మెంట్లే పరమావధిగా రాజకీయాలు సాగుతున్నాయి. ఒకప్పుడు శేరిలింగంపల్లిలో ఎన్నికలు అంటే సిద్ధాంతాల పోరాటం, ప్రజా సమస్యల గర్జన ఉండేది. కానీ ఇప్పుడు అదంతా గత వైభవం. "నాయకులు పార్టీలు మారుతున్నారు కానీ, ప్రజల తలరాతలు మారడం లేదు. అధికార పార్టీలో కలిసిపోయి తమ ఉనికిని కాపాడుకోవడమే నేతల పనిగా మారిందని స్థానిక ఓటరు ఆవేదన వ్యక్తి చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలు తమ బాధ్యతను విస్మరించి అధికార పార్టీతో లోపాయికారీ ఒప్పందాలు చేసుకోవడం వల్ల సగటు ఓటరు ముక్కున వేలు వేసుకుంటున్నాడు. ఇది ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు.


మేధావుల మౌనం.. సమాజానికి శాపం అన్న విప్లవ కవి మాటకు అద్దం పడుతుంది. నగర అభివృద్ధిపై, విభజనపై సలహాలు ఇవ్వాల్సిన మేధావులు, విద్యావంతులు మౌనం వహించడం వల్ల పాలకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. శేరిలింగంపల్లి వంటి ఐటీ హబ్ ఉన్న ప్రాంతంలో విద్యావంతులైన ఓటర్లు ఎక్కువగా ఉన్నప్పటికీ, రాజకీయాల్లో పెరుగుతున్న ఈ 'రాజీ' సంస్కృతిపై సరైన స్పందన లేకపోవడం దురదృష్టకరం. రాజకీయ నాయకులు వ్యవహరిస్తున్న తీరుపై శేరిలింగంపల్లి ప్రజలు ఇప్పుడు ఆగ్రహంతో ఉన్నారు. పోరాట పటిమను మరిచిపోయిన నేతలకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. రాజకీయ పార్టీలు తమ స్వార్థాన్ని వీడి, ప్రజా సమస్యలపై గళం విప్పకపోతే భవిష్యత్తులో ప్రజల మద్దతు కోల్పోవడం ఖాయం. ప్రశ్నించే గొంతుకలు మళ్లీ పుట్టాలి.. రాజీ లేని పోరాటం మొదలవ్వాలని సగటు ఓటరు కోరుకుంటున్నాడు.



## జూ చరిత్రలో తొలిసారి హనీ బ్యాడ్జర్ (రాటెల్)ను దత్తతకు స్వీకరించిన వైద్య విద్యార్థి రెహాన్

**హైదరాబాద్, మార్చి 29(ప్రభాత ఉదయం)**

వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గాంధీ మెడికల్ కాలేజీ విద్యార్థి రెహాన్ ప్రకాష్ తనవంతు ఉధాత చాటాడు. సికింద్రాబాద్‌లోని గాంధీ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న రెహన్ ప్రకాష్ తన 20వ పుట్టినరోజు సందర్భంగా వన్యప్రాణుల సంరక్షణ , వాటి సంక్షేమం పట్ల గొప్ప సంజ్ఞను ప్రదర్శించారు. అందుకోసం ఆ విద్యార్థి తన తల్లిదండ్రులు జె. మురళీధర్, జ్యోతి తోపాటు స్నేహితుల తో కలిసి రూ.50 వేల చెక్కును డైరెక్టర్ జూ పార్క్స్ డా.సునీల్ ఎస్. హిరేమత్ కు అందజేసి ఆరు నెలల పాటు ఒక హనీ బ్యాడ్జర్ ను దత్తత స్వీకరించారు. ఈ సందర్భంగా రెహన్ మాట్లాడుతూ... తన తండ్రి అటవీ అధికారి కావడంతో తాను వన్యప్రాణుల సంరక్షణ, సంక్షేమంలో సహకరించాలనే ప్రేరణ కలిగిందన్నారు. వన్యప్రాణుల పరిరక్షణ కేంద్రాలు,జంతుప్రదర్శనశాలలో అడవి జంతువులు ఆలనా పాలనకు ప్రతి ఒక్కరు చేతన అందించాలని తాను కోరుకుంటున్నాను పేర్కొన్నాడు. ఈ సందర్భంగా డైరెక్టర్ సునీల్ డైరెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. జె.రెహన్ ప్రకాష్ మరియు అతని స్నేహితులు ఆరు నెలల పాటు హనీ బ్యాడ్జర్‌ను స్వీకరించడానికి ముందుకు రావడంతో పాటు నెహ్రూ జూలాజికల్ పార్క్, చరిత్రలో హనీ బ్యాడ్జర్‌ను దత్తకు స్వీకరించడం ఇదే తొలిసారి అని తెలిపారు.హనీ బ్యాడ్జర్‌ను రాటెల్ అని కూడా పిలుస్తారని, ఇది భారతదేశం, ఆఫ్రికా, నైరుతి ఆసియాలో కనిపించే క్షీరదం రకానికి చెందిన రాత్రిపూట మాంసాహారీ అన్నారు .





డిజిపి శివధర్ రెడ్డికి పూల మొక్కను అందజేస్తున్న డాక్టర్ అక్షర రెడ్డి

## తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డిని కలిసిన కొత్తకోట మండల సీనియర్ నాయకులు భీంరెడ్డి కుటుంబ సభ్యులు

**కొత్తకోట, మార్చి 29(ప్రభాత ఉదయం)**

తెలంగాణ డీజీపీ బి.శివధర్ రెడ్డిని కొత్త కోట సీనియర్ నాయకుడు భీం రెడ్డి కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా డీజీపీ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రాజకీయ పరిణామాల గురించి డీజీపీ శివధర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భీం రెడ్డి మనమరాలు బి డి ఎస్ చదువుతున్న అక్షర రెడ్డిని దీవించారు. ఈ సందర్భంగా అక్షర డీజీపీ కి మర్యాదపూర్వకంగా పూలమొక్క అందించారు. చిరకాల పరిచయం ఉన్న సీనియర్ జర్నలిస్టు జయసింహ రెడ్డి యోగక్షేమాలు డీజీపీ శివధర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు.



బాలలక్ష్మి, శ్రీకాంత్ లను మర్యాద పూర్వకంగా కలిసిన కౌన్సిలర్ జ్యోతి గోపి

## జనగామ పట్టణంలోని మూడవ వార్డు అభివృద్ధికి సహకారం చేయాలి

### మున్సిపల్ 3వ వార్డు సిపిఐ (ఎం)కౌన్సిలర్ బూడిది జ్యోతి గోపి

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 29(ప్రభాత ఉదయం):**

జిల్లా కేంద్రం లో ఓ ప్రైవేటు ఫంక్షన్ కు హాజరు కావడం కోసం వచ్చిన బీసీ కమిషన్ సభ్యురాలు రంగు బాల లక్ష్మి, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ లను మర్యాదపూర్వకంగా జనగామ మున్సిపాలిటీ మూడవ వార్డు సిపిఐ(ఎం) కౌన్సిలర్ ఆదివారం కలిశారు.ఈ సందర్భంగా పట్టణంలోని మూడవ వార్డు శివారు ప్రాంతంగా ఉన్నదని ఈ ప్రాంతంలో అభివృద్ధి గత పది సంవత్సరాలుగా కుంటుపడిందని వారికీ తెలిపారు. వార్డు అభివృద్ధికి ప్రభుత్వం పక్షాన సహకారం అందించాలని కోరారు. ప్రత్యేకంగా వార్డు అభివృద్ధికి ప్రభుత్వ పక్షాన అన్ని విధాల సహకరిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారని అన్నారు . ఈకార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాయితాపురం మహేందర్ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, కాంగ్రెస్ నాయకులు దూసరి గణపతి గౌడ్, జిల్లెల సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





సెల్ టవర్ ఎక్కి నిరసన తెలుపుతున్న ఆటో డ్రైవర్లు

## ఎల్పీజీ గ్యాస్ లభించడం లేదని సెల్ టవర్ ఎక్కిన ఇద్దరు ఆటో డ్రైవర్లు

**బుద్వేల్, మార్చి 29 (ప్రభాత ఉదయం)**

పెట్రోల్, డీజీల్ దొరుకుతుంది కానీ ఎల్పీజీ గ్యాస్ లభించడం లేదని మండిపడుతు ఇద్దరు ఆటో డ్రైవర్లు ఆదివారం రాత్రి శివరాంపల్లి పిల్లర్ నెంబర్ 291 వద్ద సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. క్రింద గుమిగూడిన ఆటో డ్రైవర్లు సైతం వారికి మద్దతు పలికారు. రోజుకు కేవలం ఐదు లీటర్ల గ్యాస్ మాత్రమే ఇస్తున్నారని, దాంతో చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని వాపోయారు. ఎల్పీజీ గ్యాస్ లేకపోవడంతో తమ కుటుంబాలు పస్తులుం టున్నాయన్నారు. ప్రధాని, ముఖ్యమంత్రి ఎవరు తమ బాధలు పట్టించుకోవడం లేదని వాపోయారు. సమాచారం తెలుసుకుని సంఘటన స్థలానికి వచ్చిన పోలీసులతో సైతం వారు వాగ్వివాదానికి దిగారు. వాహనదారులు అక్కడ నిలుచుని చూస్తుండటంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఎల్పీజీ గ్యాస్ అం దుబాటులోకి తెచ్చే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మూగ యువతిపై అత్యాచారం

**బుద్వేల్, మార్చి 29 (ప్రభాత ఉదయం)**

ఇంట్లో ఎవరు లేని సమయంలో మూగ యువతి పై 40 సం వత్సరాల వయస్సు గల వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హసన్ నగర్ లో శనివారం జరిగింది. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఈ విదంగా ఉన్నాయి.. హసన్ నగర్ లో అన్న. వదిన ల దగ్గర 25 సంవత్సరాల వయస్సు గల మూగ యువతి నివాసం ఉంటుంది. శనివారం అన్న, వదిన లు బ్యాంకు పనిమీద బయటకు వెళ్లడంతో మూగ యువతి ఒక్కర్తె ఇంట్లో ఉంది. ఆ సమయంలో అదే ప్రాంతానికి చెందిన 40 సంవత్సరాల వ్యక్తి ఆ యువతిపై లైం గిక దాడికి పాల్పడ్డాడు. అన్న, వదిన లు వచ్చాక ఆ యువతి విషయాన్ని చెప్పడంతో వారు అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు మహ్మద్ అఖిల్ ను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు.



## ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో ఉపయోగం: కె.జె.ఆర్. ఆనంద్ కృష్ణారెడ్డి

### బొల్లారంలో ఉచిత వైద్య శిబిరం

**పటాన్ చెరు, మార్చి 29 (ప్రభాత ఉదయం):**

బొల్లారంలో ఖుష్బు ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి నాయకుడు కె.జె.ఆర్. ఆనంద్ కృష్ణారెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన వైద్య పరీక్షల తీరును పరిశీలించి, చికిత్స కోసం వచ్చిన రోగులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.సమాజ హితం కోసం చేసే ఇటువంటి పనులు ఘన విజయం సాధించాలని, నిర్వాహకుల కృషిని అభినందించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య బృందం, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బిజెపి ఎంపీ డీకే అరుణ నిధులతో సిసి రోడ్డు



గ్రామంలోని బీసీ కాలనీలో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ ఎం శ్రీనివాస్



సిసి రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో బిజెపి నాయకులు ఎం రవి కుమార్, మహిపాల్ రెడ్డి

**రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధి: గ్రామ సర్పంచ్ ఎం శ్రీనివాస్**

**బిజెపితోనే అభివృద్ధి సాధ్యం: మహిపాల్ రెడ్డి**

**ఎంపీ డీకే అరుణ నేతృత్వంలో గ్రామాన్ని సమగ్ర వృద్ధిగా అభివృద్ధి చేస్తాం : బిజెపి నాయకులు ఎం రవికుమార్**

**కొత్తకోట, మార్చి 29 (ప్రభాత ఉదయం)**

పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ నిధులతో కొత్తకోట మండలంలోని రామకృష్ణాపురం బీసీ కాలనీలో సుమారు 5 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ ఎం శ్రీనివాస్, బిజెపి నాయకులు మహిపాల్ రెడ్డి, ఎం రవికుమార్ లు ఆదివారం ప్రారంభించారు. గ్రామ బిజెపి నాయకులు మహిపాల్ రెడ్డి, ఎం రవికుమార్ లు గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని బిజెపి ఎంపీ డీకే అరుణ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఐదు లక్షల రూపాయల కేంద్ర ప్రభుత్వం ఎంజిఎన్ఆర్ఇ జిపి నిధులను సిసి రోడ్డు కోసం మంజూరు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఏం శ్రీనివాస్ మాట్లాడుతూ... రాజకీయాలకతీతంగా గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. బిజెపి నాయకులు మహిపాల్ రెడ్డి, ఎం రవి కుమారులు మాట్లాడుతూ... బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఎంపీ డీకే అరుణ సహకారంతో గ్రామాభివృద్ధిని నిరంతరంగా ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ ఎండి ఖలీద్ ,వార్డు సభ్యులు మోహన్ బాబు,సునీత నరసింహ,బిజెపి నాయకులు కోటేశ్వర్ రెడ్డి ,మొగులన్న ,కురుమూర్తి, ఆంజనేయులు, మౌలానా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలు పలువురికి ఆదర్శంగా నిర్వహించాలి



శాసన మండలి మాజీ చైర్మన్ కె స్వామి గౌడ్ కు ఆహ్వానం అందచేస్తున్న మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు

**బుద్వేల్, మార్చి 29 (ప్రభాత ఉదయం)**

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికే ఆదర్శమని, వారి జయంతి ఉత్సవాలను ఘనంగా, పలువురికి ఆదర్శంగా నిర్వహించాలని శాసనమండలి మాజీ చైర్మన్ కె స్వామి గౌడ్ అన్నారు. ఏప్రిల్ మాసంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో నిర్వహించనున్న మహనీయుల జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని ఆదివారం ఉత్సవాల కమిటీ చైర్మన్ దాసరి రమేశ్, కో చైర్మన్ నందిగామ నర్సింహ్మ, ప్రధాన కార్యదర్శి మంగలారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వామిగౌడ్ ను కలసి ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి జీవన్ దాస్, మంత్రి చంద్రశేఖర్, పంబాల రాజు, పి మోహన్ రావు, గొడుగు సంజీవ, దాసరి సత్యనారాయణ, నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ మూర్ఖానికి ప్రపంచదేశాలు మూల్యం !




అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఈ సంవత్సరపు అతిపెద్ద విలన్లుగా ప్రపంచంలో అవతరించారు. తమ యుద్ధ దాహానికి ప్రపంచాన్ని బలి తీసుకున్నారు. ఆయుధ సంపత్తి ఉందికదా అని ఇరాన్‌పై విచ్చలవిగిగా జరిపిన బాంబు దాడిలో ఇప్పటికే ఇరాన్ బాగా దెబ్బతింది. ఇరాన్ దాడుల్లో గల్ఫ్ దేశాలు కూడా దెబ్బిన్నాయి. ఈ క్రమంలో ఏం సాధించారో ట్రంప్ ప్రపంచానికి చెప్పాలి. గతంలో ఇరాక్‌లో ఇలాంటి దడి చేసి సద్దాం హెస్సేన్‌ను ఉరేశారు. ఇక్కడ ఖమేనీని చంపేశారు. వీరి యుద్ధాలు ప్రపంచానికి సంకటంగా మారాయి. ట్రంప్ తీరుతో ప్రపంచం కొరివితో తలగోక్కున్నట్లుగా తయారయ్యింది. ఇరాన్‌ను లొంగదీసుకుంటానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. క్రమంగా వెనక్కి జారుకున్నారు. చర్చలు జరుగుతు న్నాయని, ఐదు రోజులపాటు యుద్ధానికి విరామం ఇస్తున్నామని ప్రకటించారు. అయితే, ఇరాన్ మాత్రం.. యుద్ధం మొదలైనప్పటి నుంచీ ఇప్పటి వరకూ.. తమకూ అమెరికాకు మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని, తాము చర్చలకు సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. మీరు దాడులు మొదలు పెట్టి మీరే షరతులు పెడతారా అని నిలదీసింది. మేమూ షరతలు పెడతామని చెప్పింది. మొత్తమ్మీద, ట్రంప్ మాటలకు విశ్వసనీయత లేద ని, రోజుకో మాట మాట్లాడటమే ఆయన తీరని మరోసారి రుజువైంది. ఏదేమైనా.. ట్రంప్ వెనక్కి తగ్గటం మాత్రం కాదనలేని వాస్తవం. ట్రంప్ తీరుపై స్వదేశంలోనూ తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇజ్రాయిల్ కోల్పోయిందేమీ లేదు కఆనీ, అమెరికా భారీగా నష్టాన్ని మూటగట్టుకుంది. ఓ రకంగా చెప్పాలంటే యుద్ధంలో ఇరాన్ గెలిచిందనే చెప్పాలి. ఇరాన్ మీద కయ్యానికి కాలు దువ్వినప్పుడు అమెరికా–ఇజ్రాయెల్ లకు ఓ స్పష్టమైన లక్ష్యం లేదు. ఖమేనీ సారథ్యంలోని ప్రభుత్వాన్ని పడగొడతామని ఒకసారి, ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేయకుండా చూడటం అని మరోసారి, ఇరాన్ నుంచి అమెరికాకు ముప్పు పొంచి ఉందని, ఆ దేశాన్ని లొంగదీసుకుంటామని ఇంకోసారి.. ఇలా పూటకో మాట చెప్పారు ట్రంప్. మరోవైపు, తమ మీద రుద్దిన ఈ యుద్ధాన్ని ఎదుర్కొని తమ దేశ సమగ్రతను కాపాడుకునే ఏకైక, స్పష్టమైన లక్ష్యంతో ఇరాన్ యుద్ధంలోకి దిగింది. అంతులేని యుద్ధాలకు ముగింపు పలుకుతానని, అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తానంటూ రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్.. అమెరికాకు ఏ విధంగానూ అవసరం లేని యుద్ధం చేస్తున్నారన్న భావన అమెరికన్లలో వ్యాపించింది. తాము కట్టిన పన్నుల్ని నెతన్యాహూ కోసం ఎందుకు ఖర్చు చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, అమెరికాలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత పెరిగాయి. స్థిరచిత్తం లేని ట్రంప్ మాటలతో, చేతలతో అమెరికా అధ్యక్ష పదవి ఓ జోకులాగా తయారైంది.

స్వయంగా ట్రంప్ మద్దతుదారులు కూడా ఈ యుద్ధాన్ని సమర్థించటం లేదు. సర్వేల్లో ట్రంప్ ప్రజాదరణ రోజురోజుకీ దిగజారుతోంది. మరోవైపు, ఈ ఏడాది చివర్లో అమెరికా ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్నాయి. అధికారపక్షమైన రిపబ్లికన్ పార్టీకి పరిస్థితులు ఏమాత్రం సానుకూలంగా లేవన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే, తాజాగా వెనక్కి తగ్గారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెనెజువెలాలో అధ్యక్షుడు మదురో అధికారిక నివాసంపై దాడి చేసి రాత్రికి రాత్రి కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకొచ్చిన ట్రంప్.. ఇరాన్ మీద కూడా అదే ఎ÷–లాన్ అమలు చేయాలని భావించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ రాజధాని టెహ్రాన్‌లో సైనిక, పౌర ఉన్నతాధికారులతో సమావేశమైన తరుణంలో వారి మీద అమెరికా, ఇజ్రాయెల్ అకస్మాత్తుగా బాంబులు కురిపించాయి. వారిని హత్య చేసి యుద్ధం ప్రారంభించాయి. ఖమేనీ హత్య తర్వాత.. అప్పటి వరకూ ఉన్న అంతర్గత విభేదాలు, ప్రభుత్వం మీద ఉన్న అసమ్మతిని కూడా పక్కనపెట్టి.. దేశ పరిరక్షణకు యావత్ ఇరాన్ ఒక్కటైంది. ఆ దేశంలోని ప్రతీ పట్టణంలో.. ఓవైపు క్షిపణులు, బాంబులు పడుతున్నా కూడా బెదరకుండా.. రోడ్ల మీదికి పెద్ద సంఖ్యలో వచ్చి ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తూ ర్యాలీలు జరిపారు. ఇప్పటికీ ఇవి కొనసాగుతున్నాయి. ఇరాన్ బలాబలాలేమిటి అన్నది సమగ్రంగా సమీక్షించకుండానే ట్రంప్ ఈ యుద్ధంలోకి దిగారు. అమెరికా సైన్యాధికారులతో సంప్రదించలేదు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నేతృత్వంలోని శక్తిమంతమైన యూదు లాబీ మాటలువిని ట్రంప్ యుద్ధం నిర్ణయం తీసుకున్నారని స్వయంగా అమెరికా ఉగ్రవాద నిరోధక విభాగం డైరెక్టర్ జో కెంట్ వెల్లడించి నిరసనగా పదవికి రాజీనామా చేశారు. గల్ఫ్ మొత్తానికి యుద్ధాన్ని విస్తరిస్తుందని ట్రంప్, నెతన్యాహు ఊహించి ఉండరు. ఇక హొర్ముజ్ జలసంధిని అడ్డుకోవటం ద్వారా ఇరాన్ తన వద్ద ఉన్న బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించింది. దీంతో యుద్ధం ప్రభావం యావత్ ప్రపంచం మీద పడింది. దీనికి ట్రంప్ దూకుడే కారణం. ప్రపంచం యావత్తూ గ్యాస్, ఇంధనాల కొరతతో అల్లుడుతోంది. ఆయా దేవాల ఆర్థిక స్థితి దారుణంగా పడిపోయింది. ఇప్పట్లో ఈ నష్టాల నుంచి కోలుకోవడం ఎవరికైనా కష్టమే.



## పాడి కౌశిక్ రెడ్డిని శాసన సభ నుండి వెంటనే భర్తరఫ్ చేయాలి

**డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్**

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 29(ప్రభాత ఉదయం)**

తెలంగాణ అసెంబ్లీలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి శాసన సభలో మాట్లాడుతుండగా, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు,ఉపయోగించిన భాషను జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ తీవ్రంగా ఖండిస్తు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ నిండు శాసన సభలో ఒక దళిత ఎమ్మెల్యేను ఉద్దేశించి గన్‌తో కాల్చి పడేస్తా అంటూ చేయి సైగలు చేస్తూ బెదిరించడం అత్యంత హేయమైన చర్యఅని,ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం మాత్రమే కాకుండా, శాసనసభ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందన్నారు. దళిత ప్రజాప్రతినిధుల పట్ల ఇలాంటి అగౌరవ, అనుచిత ప్రవర్తనను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించలేమన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెంటనే అదే సభలో కడియం శ్రీహరి కి, శాసనసభకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. అలాగే శాసన సభ స్పీకర్ పాడి కౌశిక్ రెడ్డి పైన వెంటనే చర్య తీసుకుని ఆయనను శాసనసభ నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.



## నిరుద్యోగుల అభివృద్ధి దీక్షను విజయవంతం చేయండి

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 29(ప్రభాత ఉదయం)**

గద్వాల కేంద్రంలో చేపట్టిన విద్యార్థుల నిరుద్యోగుల పోరు దీక్షను జయప్రదం చేయండని గద్వాలనియోజకవర్గ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు కోరారు. సోమవారం గద్వాల పట్టణంలోని పాత బస్టాండ్ వైఎస్ఆర్ సర్కిల్లో విద్యార్థుల నిరుద్యోగుల పోరు దీక్ష ను జయప్రదం చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చి మోసపూరిత మాటలతో గారడీల మాటలతో రెండు లక్షల ఉద్యోగాలు ప్రభుత్వంలోకి వచ్చిన వెంటనే భర్తీ చేస్తామని విద్యార్థినీలకు స్కూటీలు అందజేస్తామని ఉద్యోగాలు రాని వారికి నిరుద్యోగ భృతి ఇస్తామని జాబ్ కాలండర్ ప్రకటిస్తామని చెప్పి నేటికీ రెండున్నర సంవత్సరాలు దాటిన ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చలేదని ఇందుకు నిరసనగా నిరుద్యోగులు పోరు దీక్షను చేపట్టినారు. ఆ పోరు దీక్షకు నిరుద్యోగులు పెద్ద ఎత్తున హాజరు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాను.కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత విద్యార్థులకు చెల్లించవలసిన తొమ్మిది వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోవడంతో ఉన్నత విద్య మూలకుపడుతున్నదని పేద మధ్యతరగతి విద్యార్థులు ప్రైవేట్ కాలేజీలలో చదువుతున్న వారికి చదువు లేదు, చదువు అయిపోయిన వారికి సర్టిఫికెట్లు లేక ప్రైవేటు యాజమాన్యం ఇవ్వక ప్రైవేట్ కళాశాల చుట్టూ తిరుగుతున్నారని లక్షలాదిమంది విద్యార్థుల జీవితం అగమ్య గోచరంగా మారిందని ప్రైవేట్ కాలేజీల ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోతే విద్యాసంస్థలు మూసివేస్తామని గత సంవత్సరం నుండి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్న నిరసనలు తెలిపిన విద్యాసంస్థలు బంద్ పెట్టిన ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని దున్నపోతు మీద వాన పడిన చందంగా మారి వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలను చెల్లించకుండగా ఉందని దీంతో విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తున్న పట్టించుకోవటం లేదని దీంతో విద్యార్థులు పోరు దీక్షకు పూనుకున్నారని విద్యార్థులు, కళాశాల యాజమాన్యం గద్వాలలో జరిగే పోరు దీక్షకు పూనుకున్నారని విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.రాష్ట్ర బీఆర్ఎస్వి, జిల్లా బీఆర్ఎస్వి చేపట్టిన ఈ దీక్షకు బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున మద్దతు పలికి సంపూర్ణ సహకారము అందించవలసిందిగా కోరుతున్నాను. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, స్పోర్ట్స్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు బోయిళ్ల విద్యాసాగర్, బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు, గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు, గద్వాల మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, విజయ్ కుమార్, ఐజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్, అల్లంపూర్ మున్సిపల్ చైర్మన్ పింఢి జయరాములు, వడ్డేపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కర్ణ సూరి, గట్టు మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల, ధరూర్ మాజీ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర్ రెడ్డి,అలంపూర్ నియోజకవర్గం నాయకురాలు ప్రేమలత, కేటి దొడ్డి మండలం మాజీ ఎంపీపీ మనోహరమ్మ, గద్వాల టౌన్ మైనారిటీ సీనియర్ నాయకులు అతికూర్ రెహమాన్, ఐజ పట్టణ అధ్యక్షుడు మాస్టర్ మధు కుమార్, అలంపూర్ పట్టణ అధ్యక్షుడు వెంకట రామయ్య శెట్టి, విద్యార్థి విభాగం నాయకులు, యూత్ విభాగం నాయకులు పార్టీ నాయకులు నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారని బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608